# Environment Awareness Programme – 2022

(Keep our environment clean & green)

*Organized by*

## Department of Botany

&

## Eco club

Visvodaya Government Degree College, Venkatagiri

**ప్రధాన అంశం:** **మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా, పచ్చదనంగా ఉంచుదాం**

**పరిచయం**: ప్రస్తుతం మనము ఎదుర్కొంటున్న పర్యావరణ సమస్యలు వాటి నివారణకై చేపట్టవలసిన కార్యక్రమాల గురించి ప్రకృతి, ప్రకృతి వనరులను సంరక్షించే ఉద్దేశ్యంతో ప్రజలందరిలో అవగాహనను, ఆసక్తిని పెంపొందించుటకు ఈ కరపత్రం తయారు చేయడం జరిగింది.

**ప్రస్తుతం పర్యావరణ పరిస్థితులు:** పర్యావరణం అనగా మన చుట్టూ ఉన్న పరిసరాలు. ఈ పరిసరాలలో గాలి, నీరు, నేల, మొక్కలు, జంతువులు ఉన్నాయి. మనము నీటి పంపులు, బావులు, చెరువులు దగ్గర బట్టలు ఉతకడం, పాత్రలు తోమడం, పశువులను కడగడం, వాహనాలను కడగడం, బహిరంగ మల మూత్ర విసర్జన వలన త్రాగునీరు కలుషితం అవుతోంది. మన అవసరాలైన వంట చెరకు, కలప కోసం మొక్కలను నరికివేస్తున్నాము. జంతువులను మాంసం, చర్మం, ఇతర అవసరాల కోసం చంపుతున్నాము. దీని వలన జీవ వైవిధ్యం దెబ్బతింటోంది. ప్రస్తుతం మనము త్రాగుచున్న నీరు, పీల్చుచున్న గాలి, ప్లాస్టిక్ పదార్థాల వాడకం వల్ల నివసిస్తున్న భూమి అన్నీ కలుషితమైపోయాయి. ప్లాస్టిక్ కవర్లను ఎక్కువగా వాడటం ద్వారా అవి కాలువలలో నీటి ప్రవాహానికి అడ్డుపడి కాలుష్యానికి కారణమవుతున్నాయి. వివిధ వాహనాలు, పరిశ్రమల నుండి వచ్చే పొగ, రసాయనిక ఎరువులు, క్రిమి సంహారక మందులు, ఇంటిలో వాడే రెఫ్రిజిరేటర్ల ద్వారా వెలువడే కాలుష్యక పదార్థాల వల్ల వాతావరణం లో ఉన్న ఓజోన్ పొర పలుచ బడుతోంది. దీని వల్ల సూర్యుని నుండి వెలువడే అతినీలలోహిత కిరణాలు భూమిపై ప్రవేశించి అత్యధిక ఉష్ణోగ్రత ఏర్పడి వాతావరణం మార్పు చెందడం వలన వర్షాలు కురవకపోవడం, పంటలు సరిగా పండకపోవడం, మొక్కలు అభివృద్ధి చెందకపోవడం వలన ఎడారిగా మారే ప్రమాదం సంభవిస్తుంది. కాలుష్యం మానవుని మనుగడకే ముప్పుగా సంభవిస్తున్నది.

ఈ ప్రమాదం నుండి శాశ్వతంగా తప్పించుకోవాలంటే ఈ క్రింది నివారణ చర్యలు చేపట్టాలి.

- ✓ వాహనాలు, పరిశ్రమలు నుండి వెలువడే పొగలు, వ్యర్థ పదార్థాలను నియంత్రించాలి.
- ✓ రసాయనిక, క్రిమి సంహారక మందులు వాడరాదు. వీటికి బదులుగా సహజ ఎరువులు, జీవ ఎరువులు వాడాలి.
- ✓ కాగితమును పొదుపుగా వాడవలెను. వాడిన పాఠ్యపుస్తకాలను, నోటు పుస్తకాలను, న్యూస్ పేపర్ల నుండి తిరిగి కాగితమును తయారు చేసి వాడుకోవాలి.

- ✓ తక్కువ మందం గల ప్లాస్టిక్ కవర్లను వాడరాదు. వాడితే ఎక్కడ పడితే అక్కడ పడవేయరాదు. కాల్చరాదు.
- ✓ వాడిన ప్లాస్టిక్ వస్తువులను పునరుత్పత్తి చేయడం ద్వారా పర్యావరణాన్ని కొంత వరకు కాపాడవచ్చు.
- ✓ బహిరంగ మల, మూత్ర విసర్జన చేయకుండా మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉండేటట్లు చూసుకుందాము.
- ✓ ఈ విపత్కర పరిస్థితుల నుండి బయట పడాలంటే ఎక్కువ మొక్కలను నాటాలి. ప్రస్తుతం ఉన్న మొక్కలను రక్షించి పర్యావరణాన్ని కాపాడుకుందాము. మొక్కలు సమస్త జీవకోటి బ్రతకడానికి అవసరమైనటువంటి ప్రాణ వాయువును, చల్లని వాతావరణాన్ని, ఆహార పదార్థాలను, పశుగ్రాసాన్ని, ఔషధాలను అందిస్తాయి. వర్షం కురవడానికి, భూసారము కొట్టుకొని పోకుండా, కాగితం తయారు చేయడానికి, గాలిలోని కలుషిత పదార్థాలను పీల్చడానికి మరియు వన్యప్రాణులు నివసించడానికి చెట్లు ఎంతగానో ఉపయోగపడతాయి. కావున మనమందరం చెట్ల విలువను గుర్తించి ఎక్కువ సంఖ్యలో మొక్కలను నాటి, వాటిని పరిరక్షించి పర్యావరణాన్ని కలుషితం కాకుండా, మన ప్రాంతం ఎడారి కాకుండా భావితరల వారిని రక్షించుకుందాము.

మొక్కలు పెంచండి కాలుష్యాన్ని నివారించండి

చెట్లను రక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయి

పచ్చదనం, పరిశుభ్రత మానవ మనుగడకు సోపానాలు

**Think globally, act locally.**